కర్నూలు | నంద్యాల
వార్త
17 అక్టోబర్ 2025 శుక్రవారం పేజీలు 4

- విజినరీ నాయకులు సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో ప్రధానమంత్రి
- ఆత్మనిర్బర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఆంధ్రప్రదేశ్
- ప్రధానిని పొగడ్తలతో ముంచేత్తిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్



# ఆంధ్ర అభివృద్ధి తోనే.. దేశాభివృద్ధి..!

## ప్రధాని మోదీ చేతులమీదుగా రూ.13,429 కోట్ల ప్రాజెక్టుల ప్రారంభం





**వికసిత్ భారత్ లక్ష్యం సాధనలో.. వికసిత్ ఆంధ్ర కీలక పాత్ర పోషిస్తుంది. స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడే జీఎస్టీ సంస్కరణలకు సార్థకత లభిస్తుంది. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి దిశగా సాగుతోంది" అని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.**

**కర్నూలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా గురువారం ప్రధాని మోదీ మొదట శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం కర్నూలులో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్" బహిరంగ సభలో పాల్గొని, రాష్ట్రవ్యాప్తంగా రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, పలు కార్యక్రమాలను దేశానికి అంకితం చేశారు. సభా ప్రాంగణానికి వచ్చిన ప్రధానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుండి సభావేదిక వరకు ఓపెన్ టాప్ జీపులో ప్రజలను అభివాదం చేస్తూ ముగ్గురు నేతలు ప్రయాణించారు. సుమారు మూడు లక్షల మంది హాజరైన బహిరంగ సభలో మొదట రాష్ట్ర మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వారి ప్రసంగాల్లో ప్రధానిని పొగడ్తలతో ముంచెత్తారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రం. యువత చైతన్యవంతులు. గూగుల్ వంటి ఐటీ దిగ్గజం విశాఖలో దేశపు తొలి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ స్థాపించేందుకు ముందుకొచ్చింది. ఇది ఆత్మనిర్బర్ భారత్ దిశగా పెద్ద అడుగు" అన్నారు. రాయలసీమ అభివృద్ధిపై ప్రధాని ప్రత్యేకంగా దృష్టి సారించారు. "కర్నూలు నుంచి ప్రారంభించిన ప్రాజెక్టులు ప్రాంతానికి సరికొత్త అవకాశాలను తెరవనున్నాయి. పారిశ్రామిక అభివృద్ధి వేగం పెరుగుతుంది. డ్రోన్ తయారీ కేంద్రంగా కర్నూలును అభివృద్ధి చేయడం గర్వకారణం" అని పేర్కొన్నారు. దేశ ఇంధన భద్రత, విద్యుత్ రంగ పురోగతిని వివరించిన మోదీ, "క్లీన్ ఎనర్జీ ద్వారా ఉత్పత్తి సామర్థం పెరిగింది. 1400 యూనిట్ల తలసరి వినియోగంతో దేశం రికార్డులు సృష్టిస్తోంది. సబ్బవరం-షీలానగర్ హైవే, శ్రీకాకుళం-ఆంగుల్ గ్యాస్ పైప్‌లైన్ వంటి ప్రాజెక్టులు కనెక్టివిటీ బలోపేతం చేస్తున్నాయి" అన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ, "ఈజ్ ఆఫ్ లివింగ్, ప్రజా సంక్షేమం ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన ధ్యేయాలు. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర ఆదా అవుతోంది. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జీఎస్టీ ప్రచారాన్ని పండుగలా నిర్వహించడం అభినందనీయం" అని అన్నారు. సభ ముగింపులో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "స్వర్ణాంధ్రతోనే వికసిత్ భారత్ సాధ్యం. 2047 నాటికి భారత్ వికసిత దేశంగా అవతరిస్తుంది. ఆ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ పాత్ర అత్యంత ముఖ్యమైనది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.







## దంచికొడుతున్న వర్షాలు..
# అల్లాడుతున్న మొక్కజొన్న రైతులు

– తడిసిన మొక్కజొన్న ధాన్యం...నిలిచిన మొక్కజొన్న కోత మిషన్లు





**రుద్రవరం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలు దంచికొడుతుండడంతో హడలెత్తి పోతున్నామని మొక్కజొన్న రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అరుగాలం శ్రమించి పండించిన మొక్కజొన్న ధాన్యం రోడ్లపై, పొలాల్లో అరబో సుకుంటే హోతాత్తుగా పడుతున్న వర్షాలకు తడిసిముద్దవ్వడంతో రైతులు లబోదిబోమంటున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర కలి ్పంచి తమ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మమ్ములను ఆదుకోవాలని అయా గ్రామాల్లోని మొక్కజొన్న రైతులు కోరుతున్నారు. హోతాత్తుగా వర్షాలు కురియడంతో చేతికి అందివచ్చిన మొక్కజొన్న పంటను కోస్తున ౖ మీషన్లు నిలిచాయన్నారు.

# మల్లన్న సన్నిధిలో.. ప్రధాని మోదీ..!









**నంద్యాల, అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని దర్శించ ుకున్నారు. గురువారం ఉదయం శ్రీశైలం చేరుకున్న ఆయన భ్రమరాంబ గెస్ట్ హౌస్ లో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. అక్కడ నుండి బయలుదేరిన ప్రధానమంత్రి నంది మండపం సర్కిల్ ద్వారా దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వైపు ముందుకు సాగారు. మార్గమంతా సుమారు 8,000 మంది శివసేవకులు కాషాయ వస్త్రధారణలో "హర హర మహాదేవ" నినాదాలతో ప్రధానమంత్రికి ఘన స్వాగతంపలికారు. దేవస్థానం ప్రధాన ద్వారం వద్ద వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు విభూతి, కుంకుమ ధరింపజేసి ఆలయ అంతర్భాగానికి ఆహ్వానించారు. మొదట ధ్వజస్తంభ నమస్కారం, శివ సంకల్పం అనంతరం రత్నగర్భ గణపతి పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, మహా మంగళహారతి, మంత్రపుష్పార్చనలు నిర్వహించి దర్శనం చేశారు. తరువాత నందీశ్వర దర్శనం చేసి అర్చకులచే తీర్థప్రసాదం స్వీకరించారు. తదుపరి మల్లికాగుండం వద్ద గర్భాలయ శిఖర దర్శనం అనంతరం శ్రీ భ్రమరాంబ అమ్మవారి ఆలయానికి చేరిన ప్రధానమంత్రి శ్రీ చక్రమునకు కుంకుమార్చన, షోడశోపచార పూజలు నిర్వహించి అమ్మవారి హారతి స్వీకరించారు. వేదాశీర్వచన మండపంలో వేదపండితులు చతుర్వేద ఆశీర్వచన నిర్వహించి తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి, అమ్మవార్ల చిత్రపటాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రధానికి అందజేశారు. అనంతరం ప్రధాని మోదీ శ్రీశైలంలో గల శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ప్రధానితో పాటు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఆలయ దర్శనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, అడిషనల్ ఐజీ ఏ.కే. రవికృష్ణ, ఆలయ ఈఓ శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రధానికి ఘన స్వాగతం పలికిన మంత్రి టి.జి భరత్



**కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 16 ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఉదయం ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ ఘనంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత శ్రీశైలం పర్యటన ముగించుకొని సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో పాల్గొనేందుకు విచ్చేసిన సందర్భంగా నన్నూరు సమీపంలోని హెలిప్యాడ్ వద్ద మరోసారి ప్రధానికి.. మంత్రి టిజి భరత్ స్వాగతం పలికారు. ఈ సభ వేదికగా రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మోడీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని టిజి భరత్ తెలిపారు. జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలు ఆయన ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉప్పెనలా ప్రజలు తరలివచ్చి ఎంతో ఆసక్తిగా నరేంద్ర మోడీ సందేశం విన్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ప్రధాని పర్యటన విజయవంతం చేసిన ప్రజలందరికీ మంత్రి టిజి భరత్ ధన్యవాదాలు తెలిపారు. మోడీ సభ సక్సెస్ వెనుక వీరందరి సహకారం ఎంతో ఉందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రధాని సభలో అపశృతి విద్యుత్ షాక్ తో.. ఒకరు మృతి

: ఇద్దరికీ గాయాలు

**కర్నూలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు. ప్రమాదం ఓ కుటుంబంలో విషాదాన్ని నింపింది. సభకు వచ్చిన వారిలో ముగ్గురు అక్కడ విద్యుత్ తీగలు తగిలి కరెంట్ షాక్ కు గురయ్యారు. బహిరంగ సభ ఏర్పాటులో భాగంగా విద్యుత్ పరికరాలను చాలా ఏర్పాటు చేశారు. అందులో కొందరి నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో వేలాడుతున్నాయి. వాటిని గమనించక అటుగా వెళ్లిన ముగ్గురు యువకులు కరెంటు షాక్ కు గురయ్యారు. ప్రమాదాన్ని గమనించిన అక్కడి పోలీసులు వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అర్జున్ అనే యువకుడు మృతి చెందాడు. అర్జున్ తో పాటు కృష్ణ, రాఘవ అనే ఇద్దరికి గాయాలు అయ్యాయి. వాళ్ళందరూ కర్నూలు సమీపంలోని మునగాలపాడుకు చెందినవారు ఈ విషయంపై కర్నూలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.



# మోదీ విజయం..భారత్ విజయం..!

**: చంద్రబాబు నాయుడు.. : ప్రతి కుటుంబానికి రూ.15 వేలు ఆదా : డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రానికి డబుల్ బెనిఫిట్ : సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి**

**కర్నూలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** కేంద్రంలో మరియు రాష్ట్రంలో ఎన్డీఏ డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల ఆంధ్రప్రదేశ్‌కు రెట్టింపు ప్రయోజనాలు లభిస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కర్నూలులో జరిగిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. "ఒకే దేశం-ఒకే పన్ను-ఒకే మార్కెట్" విధానంతో అమలులోకి వచ్చిన జీఎస్టీ 2.0 ద్వారా 99 శాతం వస్తువులు సున్నా, 5 శాతం శ్లాబ్‌ల పరిధిలో ఉన్నాయని తెలిపారు. జీఎస్టీ పన్ను తగ్గింపుతో నిత్యావసరాల వస్తువుల ధరలు తగ్గి పేద, మధ్యతరగతి వర్గాలకు పెద్ద ఉపశమనం కలిగిందని చెప్పారు. రైతులు, విద్యార్థులు, చిరువ్యాపారులు తదితర వర్గాలందరికీ లబ్ధి చేకూరేలా సంస్కరణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ నెక్స్ట్‌జెన్ సంస్కరణలతో ప్రతి కుటుంబానికీ సంవత్సరానికి రూ.15 వేల వరకు ఆదా అవుతోందని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్"తో రాష్ట్రానికి డబుల్ బెనిఫిట్" లభించిందని ముఖ్యమంత్రి తెలిపారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో పాటు సూపర్ జీఎస్టీతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సూపర్ సేవింగ్స్" అందాయని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం-2.0, పెన్షన్ పంపిణీ వంటి పథకాల ద్వారా రాష్ట్రం సంక్షేమ దిశగా దూసుకెళ్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సూచించిన "స్వదేశీ" మంత్రం భారత ఆర్థిక వ్యవస్థకు బ్రహ్మాస్త్రంగా మారిందని, "గర్వ్ సే కహో, యే స్వదేశీ హై" నినాదాన్ని ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తిగా స్వీకరించిందని తెలిపారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఆయనను ప్రశంసిస్తూ, 21వ



శతాబ్దపు నేత నరేంద్ర మోదీ దేశాన్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తున్నారు" అని సీఎం పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత సైనిక సత్తాను ప్రపంచానికి చాటారని చెప్పారు. స్వదేశీ స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని చంద్రబాబు అన్నారు. సెమికండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకు స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. కేంద్రం సహకారంతో అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామని, విశాఖలో గూగుల్ ఏఐ డేటా హబ్‌తో పాటు సెమికండక్టర్ యూనిట్, క్వాంటం వ్యాలీ వంటి ప్రాజెక్టులు ఏర్పడుతున్నాయని తెలిపారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ త్వరలో ఏర్పాటు కానుందని, ప్రాంతం జలకళ సంతరించుకున్నదని, స్టీల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, సిమెంట్ పరిశ్రమలు రాయలసీమలో అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, హైవే, రక్షణ రంగాలకు చెందిన రూ.13,430 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసినట్లు తెలిపారు. అలాగే రూ.4,922 కోట్ల విలువైన కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్స్‌కు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. దేశ ప్రగతికి ప్రధాని మోదీకి మరింత శక్తి లభించాలని శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిని ప్రార్థిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. వికసిత భారత లక్ష్యం సాకారం కావాలని ఆకాంక్షిస్తూ, రాబోయే బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఎంపీడీవో విజయలలిత**

**- అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి**



**హొళగుంద, అక్టోబరు 16, ప్రభాతవార్త ;** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని ఎంపీడీవో విజయలలిత పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీల ద్వారా పోషకాహారం, పోషణపై పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోబరు నెల 16వ తేదీ వరకు నెల రోజులపాటు పోషణ, ఆహార పద్ధతులు, బలవర్ధకమైన ఆహారం, సమగ్ర పోషణకు డిజిటలీకరణ ద్వారా మద్దతు వంటి కార్యక్రమాలను వివరించారు. ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాన్ని స్థానిక గురువారం మండలకేంద్రమైన హొళగుందలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థూలకాయ నివారణకు నూనెల వినియోగం తగ్గింపు, బాల్యదశ సంరక్షణ మరియు విద్య కొరకై పోషన్, చదువు కూడా అంటూ నినాదంతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాలలో ఉన్న పోషకాల గురించి, చిరుధాన్యాలతో వంటలను తయారు చేసుకోవడంపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ విజయలలిత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు షీభారాణి, పద్మావతి, సౌభాగ్య, ఈరమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పౌష్టికాహారం యొక్క ప్రయోజనాలను తెలియజేశారు. గర్భిణులు, బాలింతలు ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా వారిలో రక్తహీనత తగ్గి ఆరోగ్యంగా ఉండడంతోపాటు గర్భంలో ఉన్న శిశువుకు, అనంతరం చిన్నారులకు పోషకాలను సక్రమంగా అందుతాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ మహిళలు, బాలింతలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కర్మయోగి.. నరేంద్ర మోదీ..

**: సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ : మరో 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం కొనసాగుతుంది**

**: బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**కర్నూలు, అక్టోబర్ 16, ప్రభాత వార్త :**



స్వార్థం లేని ప్రజా సేవకుడు నరేంద్ర మోదీ అని పవన్ కళ్యాణ్ ప్రధానిని కొనియాడారు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, దేశ సేవే పరమావధిగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిజమైన కర్మయోగి అని పేర్కొన్నారు. ఆయన కేవలం ప్రభుత్వాన్ని నడిపే నేతగానే కాకుండా, భవిష్యత్ రెండు మూడు తరాల ప్రజలకు దిశానిర్దేశం చేస్తున్నారని అభిప్రాయ పడ్డారు. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా దేశాన్ని ప్రపంచ పటంలో గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టారని తెలిపారు. గూగుల్ వంటి అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులు దేశానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడం మోదీ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలు, సామాన్యులకు భారీగా ప్రయోజనం కలుగుతోందని, జీవిత, ఆరోగ్య భీమా సహా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడం వల్ల ప్రజలు ఆదా చేసుకోగలుగుతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కనీసం 15 సంవత్సరాలపాటు కొనసాగాలని, పెట్టుబడులు మరియు పరిశ్రమల నమ్మకాన్ని దెబ్బతీయకుండా స్థిరమైన ప్రభుత్వాన్ని కొనసాగించేందుకు కూటమి సంకల్పబద్ధంగా పని చేస్తుందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# ఈ కోర్టు ద్వారా డాక్టర్లకు ఎంతో ఉపయోగం

**: డాక్టర్ చంద్రశేఖర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్**

**కర్నూల్ హాస్పిటల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**




రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి ఈ. కోర్టు ను ప్రారంభించిన డా.ఎన్.టీ.ఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా . చంద్రశేఖర్.. ఈ కోర్టు ద్వారా వైదులకి ఎంతో ఉపయోగకరం అని దీని ద్వారా వైద్యులకు ఎంతో సమయం ఆదా అవుతుందని పని చేసే ప్రదేశం నుండే రాష్ట్రం లోని ఏ కోర్టు కు అయిన ఇక్కడి నుండే ఈ కోర్టు ద్వారా మెడికల్ ఎవిడెన్స్ అందించే చక్కటి అవకాశం దీని ద్వారా లభించంది అని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డా.పి.చంద్రశేఖర్ తెలిపారు. గురువారం కర్నూలు మెడికల్ యందు రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్ట మొదటి ఈ కోర్టును హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ ఈ వ్యవస్థ ద్వారా కర్నూలు మెడికల్ కాలేజీ మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో పని చేస్తున్న వైద్యులు మరియు సిబ్బంది ప్రభుత్వ సంబంధిత కోర్టు కేసులలో వారి సాక్షాన్ని ఇక్కడి నుండే రాష్ట్రంలో ఏ కోర్టుకైనా ఇవ్వవచ్చునని దీని ద్వారా సమయం మరియు డబ్బు ఆదా అవుతాయి. మరియు అందరికీ చాలా వెసులుబాటు కలుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.యం.ఇ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా. చిట్టి నర్సమ్మ , వైస్ ప్రిన్సిపల్స్ డా. రేణుక మరియు డా. సాయి సుధీర్ ఫోరెన్సిక్ ప్రొఫెసర్ డా. బ్రహ్మాజీ గారు, డా. సుధకుమారి వైద్యులు డా. నాగార్జున, డా. కోటేశ్వర రావ, డా. హరీష్ కుమార్, డా. సురేఖ, డా. సాహిల్, పిజీ విద్యార్థులు మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని సభ సక్సెస్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హర్షం

**కర్నూలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**



ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కర్నూలులో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" భారీ బహిరంగ సభ విజయవంతం కావడంతో రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజానీకం, రాయలసీమ నలుమూలల నుంచి ఉత్సాహంగా సభకు హాజరైన ప్రజలకు, కూటమి నేతలు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సభ విజయవంతం కావడంలో సహకరించిన పోలీస్, అధికార యంత్రాం గానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గం నుంచి భారీగా పాల్గొన్న ప్రజలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. రూ.13,500 కోట్ల విలువైన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, జాతికి అంకితం కార్యక్రమాలకు కర్నూలు వేదికగా నిలవడం రాయలసీమ ప్రజలకు గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి దాదాపు రూ.20 వేలు ఆదా అవుతుందని, ఇది పేదల ఇళ్లలో ముందుగానే దీపావళి వాతావరణం తీసుకొచ్చిందని చెప్పారు. వస్తువుల ధరలు తగ్గి, కొనుగోలు శక్తి పెరగడం, వ్యాపారాలు ఉత్సాహం పొందుతా యని అభి ప్రాయ పడ్డారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ప్రారంభం ఐటీ రంగానికి దిశానిర్దేశం చేస్తోందని, ఉత్తరాంధ్ర త్వరలో ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా మారనుందని చెప్పారు. కర్నూలు వేదికగా ప్రారంభమైన అభివృద్ధి ప్రాజెక్టులు రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దనున్నాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మూడు ప్రాంతాల్లో సర్వతోముఖాభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. కేవలం 16 నెలల్లో రాష్ట్రం పెట్టుబడిదారుల్లో విశ్వాసం నెలకొల్పి, అభివృద్ధిలో ముందడుగు వేయడం చంద్రబాబు దూరదృష్టి ఫలితమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# మోడీ పర్యటనకు తరలి వెళ్ళిన నేతలు

**చిప్పగిరి, అక్టోబర్, 16, ప్రభాతవార్త :**



గురువారం కర్నూల్ లో జరుగుతున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ , ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభకు చిప్పగిరి మండలం నుండి 20 బస్సులలో భారీ ఎత్తున తరలి వెళ్లినట్లు టిడిపి మాజీ మండల కన్వీనర్ వైకుంఠం వెంకటేశులు, దేగల హాల్ గ్రామ సర్పంచ్ నీలకంఠ, టిడిపి చిప్పగిరి మండల నాయకులు కొండ రామాంజనేయులు, పేర్కొన్నారు. గురువారం వెలుగు ఏపిఎం శివయ్య ఆధ్వర్యంలో 10 బస్సులలోనూ, ఉపాధి హామీ ఎపిఓ జుబేర్ అహ్మద్ ఆధ్వర్యంలో 10 బస్సులలోనూ, మహిళలు కార్యకర్తలు తదితరులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు చిప్పగిరి నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ సర్కిల్లో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం అభివృద్ధి అంచలంచలుగా జరగడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మోడీ సభకు తరలి వెళ్లామన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు జిల్లాకు రావడం ఇక్కడ సమస్యలను తెలుసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో సమస్యలను తెలియజేస్తున్నట్లు కూడా తెలిపారు. వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ జనాల తరలింపు ఎంపీడీవో అల్లా బకాష్, తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, కార్యదర్శులు, వెలుగు సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, మండల ఐక్య సంఘం సిబ్బంది, పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణతో.. అందరికీ లాభం..!

**: మూడ్ ఆఫ్ ఇండియా మన నమో : డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్..**

**: బహిరంగ సభలో నారా లోకేష్..**

**కర్నూలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**



జీఎస్టీ సంస్కరణలతో ప్రతి భారతీయునికి లాభం చేకూరుతుందని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంపై 8 వేల కోట్ల భారం పడుతున్నప్పటికీ సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. కర్నూలులో జరిగిన "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ జీఎస్టీ బచత్ ఉత్సవ్ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రసంగించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోందని లోకేష్ పేర్కొన్నారు. మూడ్ ఆఫ్ ఇండియా మన నమో" అని ప్రజలు విశ్వసిస్తున్నారని, ఆయన ప్రారంభించే ప్రతి కార్యక్రమం విజయవంతమవుతోందని చెప్పారు. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా 25 ఏళ్లుగా నిరంతర ప్రజా సేవలో ఉన్నారని, పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ ఇచ్చిన ప్రతిస్పందనకు పాకిస్తాన్ గడగడలాడిందని పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశ ప్రజల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చారని, "ప్రజలకు మంచి జరిగితే కోట్లు నష్టపోయినా పర్వాలేదు" అనే దృక్పథంతో ప్రధాని మోదీ వ్యవహరించారని లోకేష్ అన్నారు. పేదల రహిత భారతదేశం సాధనకు ప్రధాని కృషి చేస్తున్నారని, అదే దిశగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ముందుకు సాగుతున్నారని చెప్పారు. జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్రానికి రూ.8 వేల కోట్ల ఆదాయం కోల్పోయినా పేదలకు మేలు జరుగుతుందని సీఎం నిర్ణయం తీసుకున్నారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నందున "డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్" అని వ్యాఖ్యానించిన లోకేష్, పారిశ్రామిక ప్రాజెక్టులు, రైల్వే, జాతీయ రహదారుల అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. గత 16 నెలల్లో ప్రధాని నాలుగు సార్లు రాష్ట్రానికి వచ్చి అభివృద్ధి చర్యలు ప్రారంభించారని, భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో ప్రధానమంత్రి మోదీ కీలక పాత్ర పోషించారని నారా లోకేష్ అన్నారు.

# ప్రధాన మంత్రి బహిరంగ సభకు భారీగా తరలివెళ్లిన జనం

**బేతంచెర్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

భారత ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభకు టిడిపి మండల కన్వీనర్ యల్లా నాగయ్య, పట్టణ కన్వీనర్ బుగ్గన ప్రసన్నలక్ష్మీ, కూటమి పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోట్ల ఆదేశాల మేరకు మండలం నుండి మహిళలు అయా పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. పట్టణంలోని మహిళలను తరలించేందుకు కమిషనర్ హరిప్రసాద్ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవతీసుకొని అన్నిరకాల సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో అధికార యంత్రాంగం బహిరంగ సభకు తరలివెళ్లె మహిళలు, పార్టీ శ్రేణులకు ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. మండలం నుండి ఆర్టీసి బస్సులతో పాటు వివిధ వాహనాల్లో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివెళ్లడం జరిగింది.

# ప్రధానమంత్రి సభకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు..!

**: డబల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం**

**: టిడిపి నేత రమాకాంత్ రెడ్డి , మండల కన్వీనర్ జి మల్లికార్జున**

**పెద్దకడబూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**



కర్నూలులో గురువారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు పెద్దకడబూరు మండలం నుండి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న మండల కన్వీనర్ జి మల్లికార్జున కురువ మల్లికార్జున దశరథ రాముడు మీసేవ ఆంజనేయులు వీరేష్ గౌడ్, సత్య గౌడ్ జాలవాడి ముక్కన్న కంపాడు మునెప్ప కందనాతి నరసప్ప మురళి కృష్ణ నాయుడు గోనుమాన్ నరసన్న కలగట్ల లక్ష్మన్న హజరత్ వలి నాగేష్ ఆయా గ్రామాల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు జనసేన బిజెపి కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రత్యేక బస్సుల్లో తరలి వెళ్లారు ఈ సందర్భంగా టిడిపి ముఖ్య నాయకులు రమాకాంత్ రెడ్డి మండల కన్వీనర్ జి మల్లికార్జున మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని విధాల సహకరించడం జరుగుతుందన్నారు అమరావతి, పోలవరం, సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వము రాష్ట్రానికి వేల కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కర్నూల్లో నిర్వహించిన ప్రధానమంత్రి మోడీ సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రధానమంత్రి సభకు వచ్చిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధాని మోదీకి ఆత్మీయ స్వాగతం





**కర్నూలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు విమానాశ్రయానికి విచ్చేసిన ప్రధాన "మంత్రి నరేంద్ర మోదీకి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆత్మీయ స్వాగతం పలికారు. కర్నూలు ఎయిర్‌పోర్ట్ వద్ద కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస్ శర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎం.డి. ఫరూక్, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ. జనార్ధన్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ విజయానంద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్యేలు గౌరు చరిత, భూమా అఖిలప్రియ, గిత్తా జయసూర్య, జయసూర్య ప్రకాష్ రెడ్డి, బొగ్గుల దస్తగిరి, జయనాగేశ్వర రెడ్డి, పార్థసారథి, విరూపాక్షి, ఆది నారాయణ రెడ్డి, ఎమ్మెల్సీలు బీటీ నాయుడు, మధుసూదన్, మయానా జాకియా ఖానం, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నాయకులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, బాపురం రామకృష్ణ, మధుసూదన్ రెడ్డి, చింతా సురేష్ తదితరులు స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ కర్నూలు విమానాశ్రయం నుండి హెలికాప్టర్‌లో సున్నిపెంట హెలిప్యాడ్ చేరుకుని శ్రీశైలం మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం రాగమయూరి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుని "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" బహిరంగ సభలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం 4.50 గంటలకు కర్నూలు ఎయిర్‌పోర్ట్ నుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.







# పగిడ్యాల మండలం నుండి దేశప్రదాని బహిరంగసభకు తరలిన జనం

**: బహిరంగసభ విజవంతకావడంతో హర్షం వ్యక్తం చేసిన టిడిపి నేతలు**

**పగిడ్యాల, అక్టోబరు 16,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా సమీపంలో నన్నూరు వద్ద " సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్ పేరుతో గురువారం ఏర్పాటు చేసిన భారీబహిరంగ సభకు భారత ప్రదాని నరేంద్రమోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్, మంత్రులు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు విచ్చేయడంతో పగిడ్యాల మండలం నుండి 42 వాహనాలలలో జన తరలివెళ్లారు. మండల పరిధిలోని నెహ్రూనగర్, కొత్త ముచ్చుమర్రి, పాత ముచ్చుమర్రి, ఆంజనేయనగర్, బీరవోలు, పగిడ్యాల, సంకిరేణిపల్లె, పాలమర్రి, లక్ష్మాపురం, పడమర ప్రాతకోట, తూర్పు ప్రాతకోట, ఎన్.గణపురం, ఎం.గణపురం గ్రామాల నుండి ఉదయం బయలు దేరి మధ్నా హ్నం సభాప్రాంగణానికి చేరుకున్నారు. 34 ఎపిఎస్ ఆర్‌టిసి బస్సులు,8 ప్రైవేటు వాహనాలలో పురుషులు 1026, స్త్రీలు 1070 మంది మొత్తం 2096మంది తరలివెళ్లారు. టిడిపి నాయకులు, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు సొంత వాహనాలలో వెళ్లారు. పగిడ్యాల సింగిల్ విండో అధ్యక్షుడు దామోదరెడ్డి , పుల్యాల రాజశేఖరెడ్డి,ఒగిలి శ్రీనివాసులు, లోకానందరెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం యువనాయకుడు మద్దిలేటి, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, అయ్యన్న, భూషిగౌడు, సిఎం సమీన్, సగినేల వెంకటరమణ, తెలుగు వెంకటేశ్వర్లు, డాక్టర్ నాగశేషులు, బీరవోలు కుమ్మరి హనుమన్న, దాసు, నీటిసంఘం డైరెక్టర్ గుంపుల రామకృష్ణుడు, టిడిపి, జనసేన, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో జనం తరలివెళ్లారు.



**భారీ బహిరంగ సభ విజవంతం :** దేశప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమత్రి కొణిదెల పవన్ కళాణ్ మంత్రులు, ఎంపిలు,ఎంఎల్ఏలు హాజరైన భారీ బహిరంగ సభ విజయవంతమైదనీ టిడిపి నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. కనీవిని రీతిలో జనం సభకు హాజరుకావడం విశేషమని హర్షం వ్యక్తం చేశారు.

# మార్కెట్ యార్డులో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి

**పత్తికొండ, అక్టోబరు 16, ప్రభాతవార్త :**



మార్కెట్ యార్డులో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు వెంకటరత్నం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఔట్‌సోర్సింగ్ మార్కెట్ యార్డులలో పని చేస్తున్న అసిస్టెంట్లు, డీవోలకు ప్రభుత్వ భద్రత కల్పించాలని, గత 35 ఏళ్ళుగా పని చేస్తున్న కార్మీకులకు కార్మీక శాఖ నియమ నిభంధనల ప్రకారం వేతనాలు అంధించడంలేదని, కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని ఆయన కోరారు. ఆరోగ్యశ్రీ కార్డు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంధించాలని ఆయన పేర్కొన్నారు.

# అసాంఘీక కార్యక్రమాలకు అడ్డుకట్ట

**-ఎస్ఐ**

**మహానంది, అక్టోబర్ 16, ప్రభాతవార్తః**



డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచి అసాంఘీక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని మహానంది ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని బహిరంగ ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘీక కార్యక్రమాల అదుపునకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్నవారిపై నిఘా ఉంచామన్నారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మహానంది పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్రమోదీ సభకు తరలివెళ్లిన జనం


**హాలహర్వి, అక్టోబరు16, ప్రభాతవార్త;**



కర్నూలులో గురువారం జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రధాని నరేంద్రమోదీ సభకు హాలహర్వి నుంచి జనం భారీగా తరలివెళ్లారు. మోడీ సభకు వెళ్లే జనాలకు ఎంపీడీఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. మోడీ సభకు వెళ్లే ప్రజలకు బభజనం, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించామన్నారు. హాలహర్వి మండలం నుంచి దాదాపు 460 మంది మోడీ సభకు వెళ్లారని ఎంపీడీఓ వరలక్ష్మి విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, ఓంప్రకాష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న జరిగే సిఐటియు జిల్లా మహాసభులు జయప్రదం చేయండి

**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 16, ప్రభాతవార్త :**




ఈ నెల 17,18 తేదీలలో నంద్యాల జిల్లా బేతంచెర్ల పట్టణంలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం,, జిల్లా కార్యదర్శి నాగరాజు పిలుపు నిచ్చారు. గురువారం జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతు సిఐటియు జిల్లా మహాసభలకు దాదాపు 300 మంది ప్రతినిధులు హాజరు అవుతారని, కేంద్ర ప్రభుత్వం కార్మీక చట్టాలను మార్పు చేస్తు పని గంటలు పెంచుతు కార్మీక వర్గాన్ని తీవ్రంగా మోసం చేసిందని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట ఇచ్చి దేశంలో 5 లక్షలు పరిశ్రమలు మూసివేసి ప్రత్యక్షంగా నిరుద్యోగానికి కారణమవుతున్నదన్నారు. అన్ని సమస్యలపై మహాసభలలో చర్చించడం జరుగుతుందని కావున కార్మీకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో గౌస్, లక్ష్మణ్, బాల వెంకట్, ఎల్లయ్య, రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాల్వలను పరిశీలించారే.. గండ్లను మరిచారు..

**- కోతకు గురైన 19వ బ్లాక్ ఉపకాల్వ**



**రుద్రవరం, అక్టోబర్ 16, ప్రభావార్తః**

వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి 3500 క్యూసెక్కుల సామర్థ్యంతో నీరు గంగలో ప్రవహిస్తుందని ఈనెల 13వ తేది గంగ అధికారులు కొందరు తెలుగుగంగ ఉప కాల్వలను పరిశీలించారే కానీ కోతలకు గురైన కాల్వ గండ్లను మరిచారు. వివరాల్లోకి వెళ్లితే తెలుగుగంగ 19వ బ్లాక్ ఉపకాల్వ రుద్రవరం మండలం అప్పనపల్లె గ్రామ సమీపంలో కోతకు గురై కూలిపోయేపరిస్థితి నెలకొంది. ఈ19వ బ్లాక్ ఉపకాల్వ కట్టపై అప్పనపల్లె, గోనంపల్లె, పందిర్లపల్లె, పెద్దకంబలూరు గ్రామాలకు సంబంధించిన రైతులు వారి పంట పొలాలకు నిత్యం అటువైపే వెళ్తుంటారు. కనుక వారు ఆదమరిస్తే ప్రమాదం తప్పదు. ఇందుకు సంబంధించిన అధికారులు వెంటనే కోతకు గురైన 19వ బ్లాక్ ఉప కాల్వను మరమ్మత్తులు చేయాల్సిందిగా అయాగ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకుందాం

**నందికొట్కూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :**



భోధనేతర కార్యక్రమాల వలన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య నానాటికి తగ్గిపోతున్నదని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాలలను పరిరక్షించుకుందామని నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్, జిల్లా కార్యదర్శి ముర్తుజావలి తెలిపారు. గురువారం పట్టణంని ఉన్నత పాఠశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు బడిభోధన తప్ప ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ గూగుల్ లింక్ ఫార్మ్స్ డేటా ఆప్‌లోడ్ యోగా దినోత్సవాలు, మెగా పేరెంట్ మీటింగ్‌లు, కర్మయోగి, సస్వచ్ఛాంధ్రా..స్వర్ణాంధ్ర లీడర్ షిప్, ట్రైనింగ్‌లు,ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణలు,ఎన్.ఎం.ఎం.ఎస్.పరీక్షలు, బబ్లింగ్ మిడ్డే మీల్స్, గుడ్లు, చిక్కీలు, జి.ఎస్.టి.పైన వ్యాసరచన పోటీలు, రికార్డులు, రిజిష్టర్లు మొదలైన పనులతో ఉపాధ్యాయులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వాటి నుంచి విముక్తి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాముడు, వాసు, రంగస్వామి, జగదీష్, సురేంద్ర, మధు, మనోహార్, నాగేశ్వరరావు, మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బొందిమడుగులో త్రాగునీటి సమస్యను పరిష్కారించిన అధికారులు

**- వార్త ఎఫెక్ట్**

**తుగ్గలి, అక్టోబరు 16, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో అధికారులు ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా త్రాగునీటి సమస్య తలెత్తింది. అయితే గురువారం ప్రభాతవార్త జాతీయ తెలుగుదిన పత్రికలో వెలువడిన త్రాగు నీటి సమస్య పరిష్కారించండి కథనానికి అధికారులు స్పంధించి చెడిపోయిన విధ్యుత్ మోటారుకి మరమ్మత్తులు చేయించి గ్రామానికి మంచి నీళ్ళు సరఫరా చేయడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు తలెత్తుతే సంభంధిత అధికారులు స్పంధించరు కానీ వివిధ పత్రికలలో వార్త కథనాలు వస్తే ఉన్నతాధికారులతో చివాట్లుతిని అప్పుడు గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారిస్తారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కారించేందుకు అధికారులు ఉన్నారని అయితే ఉన్నతాధికారులు చివాట్లు పెట్టేదాకా స్తానిక అధికారులు ఎలాంటి పనులు చేపట్టరని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు గ్రామాలలో ఏమైన సమస్యలు వస్తే వెంటనే స్పంధించి వెంటనే పరిష్కారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పిఎం సభకు 32 బస్సులు



**కొత్తపల్లె, అక్టోబర్ 16, ప్రభాతవార్తః**

భారత ప్రధాన మంత్రి ఉమ్మడి కర్నూలులో నిర్వహించిన బహిరంగ సభకు మండలం నుంచి 32 బస్సులు పంపామని ఎంపీడిఓ మేరీ, ఏపీవో విమలమ్మ తెలిపారు. గురువారం దుద్యాల గ్రామంలో ఎంపీడివో, ఏపీఓలు జెండాలు ఊపీ పిఎం సభకు బస్సులను ప్రారంభించారు. వీటిలో మొత్తం 2800 మంది పొదుపు మహిళలు, ఉపాధి కూలీలను అయా శాఖల అధికారులు పంచాయితీకార్యదర్శులు, ఎన్‌ఆర్‌జీఎస్ సిబ్బంది తరలించారు.

# మోధీ పర్యటనకు 2 వేల మందితో..

**- ఎంపీడిఓ భాగ్యలక్ష్మి**

**రుద్రవరం, అక్టోబర్ 16, ప్రభాతవార్తః**



మనదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ కర్నూలుకు వస్తున్న సందర ్భంగా 48 బస్సుల్లో 2 వేల మందితో రు ద్రవరం మండలం నుంచి ఎంపీడివో ఆధ్వర్యంలో బయలుదేరారు. ఈసందర ్భంగా ఎంపీడిఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రధాని మోధీ పర్యటనకు 2 వేల మదికి తగ్గకుండా కర్నూలుకు మోధీ పర్యటనకు బయలుదేరామని పర్యటనకు బయలుదేరిన ప్రజలకు తాగునీరు, టిఫీన్లు, భోజన వసతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. మోదీ పర్యటనకు మండలంలోని పలు గ్రామాల్లోని కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీగా తరలివెళ్లారు.

# వామపక్ష, ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడం తగదు..!

**- సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బి.వీరశేఖర్, సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు**

**దేవనకొండ, అక్టోబరు16, ప్రభాతవార్త;**



దేశ ప్రధాని నరేంద్రమోదీ కర్నూలు పర్యటన సందర్భంగా సీపీఎం, సీపీఐ, ఆయా పార్టీల ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడం పట్ల సీపీఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావులు తీవ్రంగా ఖండించారు. గురువారం వారు స్థానిక పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలుచేసే విధంగా, ప్రజలు, ప్రజా సంఘాల నాయకుల స్వేచ్ఛను హరించేలా పోలీసుల వైఖరి ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసేందుకు భారత పౌరులకు రాజ్యాంగమే హక్కు కల్పించిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘిస్తూ కర్నూలు పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారన్నారు. పోలీసుల యొక్క అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని, గృహ నిర్బంధం దగ్గర నుంచి పోలీసులు వెనక్కి వెళ్లిపోవాలని వారు డిమాండ్ చేశారు.

# మబ్బు లొడుగు నరసింహుడి మృతి

**- వైసీపీ పార్టీకి తీరనిలోటు - మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గంధం వీరరాఘవరెడ్డి**

**రుద్రవరం, అక్టోబరు 16, ప్రభాతవార్తః**

మండల కేంద్రంలోని దళిత కాలనీకి చెందిన గంగుల కుటుంబానికి వీరాభిమాని వైసీపీ కార్యకర్త మబ్బు లొడుగు నరసింహులు మృతి వైసీపీ పార్టీకి తీరనిలోటని ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గంధం వీరా రాఘవరెడ్డి అన్నారు. ఈసందరర ్భంగా ఆయన మాట్లాడుతూ మొబ్బు లొడుగు నరసింహులు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్నటి దినం అనగా బుధవారం తుదిశ్వాస విడిచారన్నారు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న నేను మొబ్బు నరసింహుని నివాసానికి చేరుకొని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించినట్లు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి నరసింహుని కుటుంబానికి అన్నివిధాలుగా గంగుల కుటుంబం వైసీపీ పార్టీ అండగా ఉంటుందని వారికి మనోధైర్యానిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మబ్బు బాలస్వామి, కొల్లం నరసింహులు, తెలుగు చిన్న నాగన్న, నం.1 వుశేని, బండారు పెద్దన్న,




# చౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థానంలో తనిఖీ..

**- అమ్మవారి బంగారు అభరణాలు అన్ని ఉన్నాయి - తనిఖీ అధికారి పాండురంగారెడ్డి**

**బనగానపల్లె, అక్టోబర్ 16, ప్రభాతవార్తః**



బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరీ అమ్మ వారి దేవస్థానంకు చెందిన అభరణాలపై కర్నూలు నుండి వచ్చిన జిల్లా తనిఖీ అధికారి పాండురంగారెడ్డి గత మూడు రోజులుగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం గురువారం ఆయన మాట్లాడుతూ దేవస్థానం నందు బంగారు, వెండి వస్తువులు ఎటువంటి అవకతవకలు జరగలేదన్నారు. 2005 నుండి నేటి వరకు దేవస్థానం అభరణాలన్ని సరిచూడడం జరిగింది. గతంలో పనిచేసిన ఈవోలు రామాంజనేయశర్మ, జి కామేశ్వరమ్మ, ప్రస్తుత కార్యనిర్వాహణ అధికారి నల్లకాల్వ శ్రీనివాసరెడ్డికి బంగారు అభరణాలు అప్పగించడం జరిగింది. దేవస్థానం నందు బంగారు 7కేజిల 497 గ్రాముల 550 మిల్లిగ్రాములు, వెండి 244 కేజిల 717 గ్రాములు ఉన్నదని తెలిపారు.

# జీఎస్టీ 2.0 సంస్కరణల ఉస్తవ్ బహిరంగ సభకు అద్భుతం..!

**కర్నూలు అర్బన్ అక్టోబర్ 16 ప్రభాతవార్త :**




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు పర్యటనలో జీఎస్టీ 2.0 సంస్కరణల ఉస్తవ్ బహిరంగ సభకు కల్లూరు అర్బన్ లక్ష్మీపురం గ్రామం 28 వార్డు ఐ టి డి పి ప్రెసిడెంట్ మురళీ మోహన్, ఆధ్వర్యంలో రాధాక్రిష్ణ రెడ్డి, హరి, రామిరెడ్డి, ఏకాంబ రయ్య, శ్రీనివాసులు, విజయ్ సహకారంతో లక్ష్మీపురం గ్రామంలో ఏడు బస్సులను ఏర్పాటుచేసి దాదాపు 500 మందిని బహిరంగ సభలో నరేంద్ర మోడీ జీఎస్టీ పై మాట్లాడిన విషయాలను ప్రజలకు వినిపించేలా చేశారు. గ్రామ ప్రజలకు కావాల్సిన మంచినీరు భోజనం వసతులు తోపాటు అన్ని సదుపాలతో బాగా చూసుకున్నారని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామ టిడిపి నాయకులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

# జీడీపీ నీటిలో.. ఇద్దరు బీటెక్ విద్యార్థులు.. గల్లంతు..!

- జీడీపీ క్రస్ట్‌గేట్ల దగ్గర గల్లంతు
- సెల్ఫీ కోసం పోయి ప్రాణం మీదకు..
- ఒకరి మృతదేహం లభ్యం
- గల్లంతయిన వ్యక్తి కోసం గజ ఈతగాళ్లు అన్వేషణ





**గోనెగండ్ల, అక్టోబరు,16,ప్రభాతవార్త**

గాజులదిన్నె ప్రాజుక్టులో విహారం చేసేందుకు వచ్చిన బీటెక్ విద్యార్థులలో విషాదం అలుముకుంది.గాజులదిన్నె ప్రాజెక్టును చూసేందుకు వచ్చిన ఎనిమిది మంది బీటెక్ విద్యార్థులలో ఇద్దరు నాలుగవ క్రస్ట్‌గేట్ల దగ్గర పారుతునన్న నీటిలో కొట్టుకుపోయి మృతువాతపడ్డారు.పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఎర్రకోట ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం ఏఐ చదువుతున్న శివ,బాబు, అస్తబ్, ధనుంజయ్, శ్రీనాథ్, సాయిగణేష్ , చెన్నరెడ్డి, ఉదయ్ కుమార్‌లు ఏనిమిది మంది విద్యార్థులు కలిసి ఇంటి దగ్గర కళాశాలకు వెలుతున్నామని చెప్పి విహరం కోసం గురువారం ఉదయం గాజులదిన్నె ప్రాజెక్టుకు వచ్చారు.ప్రాజెక్టు పరిసరాలలో సంతోషంగా ఎంజాయి చేశారు.అనంతరం మూడు గంటల సమయంలో భోజనం చేసి నాలుగో క్రస్ట్‌గేట్ దగ్గర నీరు పారుతుంది.అక్కడ సెల్ఫీ దిగెందుకు ఎనిమిది మంది విద్యార్థులు వెళ్లారు. అయితే అక్కడ నీరు పారి పాకర(పాచి) ఉండటాన్ని వారు గమనించలేదు.నాలుగో క్రష్టగేట్ దగ్గర నీటి ఉదృతి ఎక్కువగా ఉడటంతో చెన్నరెడ్డి,ఉదయ్‌కుమార్,శివ,అనే ముగ్గురు విద్యార్థులు పారుతున్న నీటిలో కొట్టుకొని కింద పోయారు. అయితే అదృష్టవశాత్తు శివ అనే విద్యార్థి ప్రాణాలతో బయట పడ్డాడు.ఉదయ్‌కుమార్,చెన్నరెడ్డిలు నీటిలో కొట్టుకోపోయి కింద ఉన్న నీటి గుంతలో కురుకుపోయారు.తమతో పాటు క్షణం వరకు ఉన్న ఇద్దరు స్నేహితులు నీట మునిగిపోతుండటంతో కేకలు వేసినప్పటికి ఫలితం లేకుండా పోయింది.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృతి చెందిన విద్యార్థుల స్నేహితులను విచారించి గజ ఈతగాళ్లతో వెతికించారు. సాయంత్రంకు చెన్నరెడ్డి మృత దేహం గజ ఈతగాళ్లకు చిక్కింది.ఉదయ్‌కుమార్ మృతదేహం చిక్కలేదు.





**ఉన్నఒకే ఒక్క కొడుకు పోయాడు మేము ఎందుకు బతకాలి దేవుడా (చెన్నరెడ్డి తల్లిద ండ్రులు)**

మౌళిశ్వరరెడ్డి,శకుంతలమ్మ చెన్నరెడ్డి తల్లిదండ్రులు వీరికి ఒక కుమారుడు చెన్నరెడ్డి ఇద్దరు ఆడపిల్లలు వైష్ణవి,చైతన్య,వీరు నిరుపేదలు ఎమ్మిగనూరులోని వైఎస్ఆర్ సర్కిల్ నందు హోటల్ నడుపుతూ జీవన ం సాగిస్తున్నారు.తమ కుమారుడు చెన్నరెడ్డి ఒక ఏడాది పూర్తి అయితే ఎదో ఒక ప్రవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తు మమ్మల్ని పోషిస్తాడని అనుకున్నాము.కాని మము మ్మల్ని ఇలా ఒంటరిగా చేసి పోతాడని అనుకోలేదని ఉన్న ఒక్క కొడుకు పోయాడు.ఇక మేము ఎందుకు బతకాలి అని తండ్రి మౌళిశ్వరరెడ్డి నీటి మడుగులో దుకెందుకు వెళ్లగా అక్కడి వారు ఆయనను వారిం చారు. గత ఐదేళ్లుగా మౌళిశ్వరరెడ్డి కిడ్ని సంబందిత వ్యాధితో బాధపడుతున్నడు.ఇక ఆ తల్లిదం డ్రుల రోధనల చూపరులను కలిచివేశాయి.

**అమ్మ...కాలేజికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు ఇక చావుకబురు వచ్చింది. (ఉదయ్‌కుమార్ తల్లిదండ్రులు)**

ఎమ్మిగనూరుకు చెందిన గోవిందు,రాధలకు ఇద్దరు కుమారులు పెద్దవాడు మనోహర్ బెంగళూరులో ఉన్నడు.చిన్నవాడు ఉదయ్‌కుమార్ ఎర్రకోట బీటెక్ కళాశాలలో ఏఐ మూడవ సంవత్సరం చదువుతున్నాడు.వీరు చేనేత పనులు చేస్తు జీవనం సాగించేవారు.గురవారం ఉదయం ఇంట్లో టీఫిన్ చేసి ఉదయ్‌కుమార్ అమ్మకాలేజికి వెళ్లి వస్తాను అంటు బయలు దేరాడు.మద్యహ్నాం మూడున్నర సమయంలో మీ వాడు గాజులదిన్నె ప్రాజెక్టు నీటిలో మునిగి పోయాడని ఫోన్ వచ్చిందని ఇక్కడ మమ్మల్ని ఇక చూసుకునే వాడే లేదని మేము ఎవ్వరి కోసం బతకాలి అంటు రోధనలు మిన్నంటాయి.

-ఃనీటి ఉదృతిలో మా కళ్లమందే మా స్నేహితులు కొట్టుకుపోయారు.మాకు ఏమిచేయాలో తోచలేదు.ఇక కేకలు వేశాము.సమీపంలో చాల మంది ఉన్నారు.అక్కడికి వెళ్లి మేము రోదిస్తు మా స్నేహితులు నీటిలో కొట్టుకుపోయారు.అక్కడ నీటిలో మునిగారు రండి సహాయం చేయడని ఎంతమందిని వేడుకున్నా ఏ ఒక్కరు కూడా సహాయం చేసేందుకు ముందుకు రాలేదు.మా రోధనలు వారి మనస్సులను కరిగించలేదేమో ఆ సమయంలో సహాయం చేసి ఉంటే మా స్నేహితులు బతికి ఉండేవారేమో మరి అని విద్యార్థులు రోధిస్తు తెలిపారు.

**ఉదయ్‌కుమార్ మృత దేహం కోసం గాలింపుః**



పోలీసులు మద్యహ్నాం నుంచి ఇద్దరి మృత దేహాల కోసం గజ ఈతగాళ్లతో వెతికించారు.సాయంత్రంకు చెన్నరెడ్డి మృత దేహం దొరికింది. ఇక ఉదమ్ కుమార్ మృత దేహం కోసం గజ ఈతగాళ్లతో గాలించారు.గురువారం రాత్రి పొద్దుపోయే వరకు నీటిలో వెతికారు.కాని ఉదయ్‌కుమార్ మృత దేహం లభించలేదు.దీంతో గజ ఈతగాళ్లు శుక్రవారం ఉదయం నుంచి వెతుకుతమని నీటి నుంచి బయటకు వచ్చారు.

# ఈపెద్ద మనిషీ.. నాకు బాగా తెలుసు

**- ప్రధాని నరేంద్రమోడీ**

**: డోన్ ఎమ్మెల్యే కోట్లకు ప్రత్యేక పలకరింపు**



**బేతరంచెర్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్తః**

భారత ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ఓర్వకల్లు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా ఎమ్మెల్యేలను పరిచయం చేస్తుండగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డిని చూసిన ప్రధాన మంత్రి ఈపెద్ద మనిషి నాకు బాగా తెలుసు అని ప్రత్యేకంగా పలకరించడం మిగతా శాసన సభ్యులు అవాక్కుఅయ్యేలా చేసింది. ఈసందర్భంగా మోడీ ఎమ్మెల్యేతో మాట్లాడుతూ మీరు కేంద్రమంత్రిగా పనిచేశారు కదూ అని అన్నారు. ఎమ్మెల్యే మీ పర్యటనతో ప్రాంతీయ అభివృద్ధికి మంచి మార్గం ఏర ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తు ప్రధాని ప్రత్యేక పలకరింపుకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనులను.. ప్రారంభించిన ప్రధాని మోదీ

**: సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ నుంచి వర్చువల్ కార్యక్రమం**

**: ఐదు పనులకు శంకుస్థాపనలు.. 8 ప్రాజెక్టుల ప్రారంభోత్సవం.. రెండు ప్రాజెక్టులు జాతికే అంకితం**

**కర్నూలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ వేదిక నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మొత్తం రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి రూ.9,449 కోట్ల విలువైన ఐదు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా, రూ.1,704 కోట్ల విలువైన ఎనిమిది ప్రాజెక్టులను ప్రారంభించారు. అదనంగా రూ.2,276 కోట్ల విలువైన రెండు ప్రధాన ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. శంకుస్థాపనలు చేసిన ప్రాజెక్టులు: .. విద్యుత్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ - రూ.2,886 కోట్లు .. ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ - రూ.4,922 కోట్లు .. కొత్తవలస-విజయనగరం మధ్య 4వ లైన్ - రూ.493 కోట్లు .. పెందుర్తి-సింహాచలం నార్త్ రైల్వే ఫ్లైఓవర్ లైన్ - రూ.184 కోట్లు .. సబ్బవరం-షీలానగర్ జాతీయ రహదారి - రూ.964 కోట్లు ప్రారంభించిన ప్రాజెక్టులు: .. రేణిగుంట-కడప-మదనపల్లె రోడ్డు - రూ.82 కోట్లు.. కడప-నెల్లూరు-చునియంపల్లి రోడ్లు - రూ.286 కోట్లు.. కనిగిరి బైపాస్ రోడ్డు - రూ.70 కోట్లు .. గుడివాడ-నూజెండ్ల వద్ద నాలుగు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ - రూ.98 కోట్లు.. కల్యాణదుర్గం-రాయదుర్గం-మొలకలమూరు రోడ్డు - రూ.13 కోట్లు .. పీలేరు-కలసూర్ నాలుగు లేన్ల రోడ్డు - రూ.593 కోట్లు .. నిమ్మకూరు తీనిలిలో నైట్ విజన్ గ్లాసుల ఉత్పత్తి కేంద్రం - రూ.362 కోట్లు .. చిత్తూరు ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ - రూ.200 కోట్లు జాతికి అంకితం చేసిన ప్రాజెక్టులు: .. కొత్తవలస-కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులు - రూ.546 కోట్లు .. శ్రీకాకుళం-అంగుల్ నేచరల్ గ్యాస్ పైప్‌లైన్ - రూ.1,730 కోట్లు ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, రవాణా, శక్తి రంగాల అభివృద్ధికి దోహదం చేస్తాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.




# మెడికల్ కాలేజీలను ప్రైవేట్ కు అప్పగిస్తే చంద్రబాబుకు పతనం తప్పదు ..!

**: నన్ను విమర్శించే అర్హత రమాకాంత్ రెడ్డికి లేదు**

**: నా జీతం మొత్తం పేద ప్రజలకే పంచుతా : ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి**



**పెద్దకడబూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త**

గత వైసిపి ప్రభుత్వం హయంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగిస్తే సీఎం చంద్రబాబు నాయుడుకు పతనం తప్పదని పెద్దకడుబూరు మండల టిడిపి నేత నరవ రమాకాంత్ రెడ్డి కి పదేపదే నన్ను విమర్శించే అర్హత లేదని అసెంబ్లీ నుండి తీసుకున్న జీతం మొత్తము ఆపదలో ఉన్న పేద ప్రజలకే పంచుతానని ఏ ఒక్క రూపాయి కూడా నా సొంత ఖర్చులకు వాడుకోవడం లేదని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరు లో మెడికల్ కాలేజీ లను కూటమి ప్రభుత్వము ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడాన్నే నిరసిస్తూ రచ్చబండ కార్యక్రమం నిర్వహించి కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ కూటమి నాయకులకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని విమర్శించే దాని మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శించారు రాష్ట్రంలో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందని మరో పక్క మెడికల్ కాలేజీలను ప్రైవేట్ సంస్థలు అప్పజెప్పి పేద ప్రజల పిల్లలకు వైద్య విద్యను దూరం చేయడం సిగ్గుచేటు అన్నారు మెడికల్ కాలేజీలను కాపాడుకునేందుకు వైసిపి ప రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు ఒకవేళ బలవంతంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పినా 2029లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మళ్లీ వెనక్కి తీసుకొని ప్రభుత్వ ఆధీనంలో ఉంచుతామన్నారు ఇప్పటికైనా సీఎం చంద్రబాబు నాయుడు పేద వైద్య విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం లో కట్టించిన మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురాలని ఆయన డిమాండ్ చేశారు ఉదయం రాఘవేంద్ర రెడ్డితో సాయంత్రం తిక్కారెడ్డి తో రాజకీయం చేసే టిడిపి నేత కూడా ఎమ్మెల్యే అసెంబ్లీకి పోదు ప్రజా సమస్యలపై మాట్లాడు అంటూ తనను విమర్శించడం దారుణం అన్నారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పురుషోత్తం రెడ్డి రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి

**కర్నూలు అర్బన్ అక్టోబర్ 16 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమాన్ని ఉదయం గం. 8.00 లకు వీకర్ సెక్షన్ కాలనీ 37 వ వార్డులో షరీఫ్ ఇంటి దగ్గర, నంద్యాల జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి నిర్వహించనున్నారు.కావున నియోజకవర్గ పరిధిలోని వైసిపి కార్పొరేటర్లు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమం లో పాల్గొని మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా సంతకాలు చేసి, రాబోవు తరాల పిల్లల భవిష్యత్తు మెరుగుపడేలా వారి బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతారని కోటి సంతకాల సేకరణలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని మీ మద్దతును మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని కోరుతున్నామని తెలిపారు.

# విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోలి : మంత్రి సవిత

- విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతపై ఆగ్రహం వ్యక్తం చేసిన బిసి మంత్రి ఎస్.సవిత
- వెల్దుర్తి మహాత్మజ్యోతిబాపూలే బిసి గురుకులను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి సవిత..
- ప్రిన్సిపాల్ లేకపోవడం,మెయింటెనెన్స్‌పై,కోడిగుడ్డు బరువు తగ్గడంపై మంత్రి ఆగ్రహం..

**వెల్దుర్తి, అక్టోబర్16, ప్రభాతవార్త**

విద్యార్థులకు సొంత బిడ్డల్లా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు.కర్నూలు జిల్లా,మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని మహాత్మజ్యోతిబాపూలే బిసి గురుకుల బాలికల పాఠశాలను గురువారం మంత్రి సవిత ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు.తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినీలతో మాట్లాడారు.మీకు మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.మీకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తనకు నేరుగా ఫోన్ చేయవచ్చని మంత్రి తన ఫోన్ నెంబర్ 9440610201 వారికి చెప్పారు.గత సంవత్సరంలో ఇదే పాఠశాల విద్యారినీలు ఉత్తమ ఫలితాలు సాధించిన రికార్డులను మీరు కొనసాగించాలని,బాగా చదువుకోవాలని విద్యార్థులకు మంత్రి సూచించారు.అనంతరం వంటగదిని మంత్రి తనిఖీ చేశారు.విద్యార్థినీలకు ఇచ్చే కోడిగుడ్డు బరువును చూడగా 40 గ్రాములు ఉండటం,వంటలో వాడే



పప్పుదినుసులు,మిరియాలు నాణ్యత లేనివిగా ఆమె గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకై కోట్లాది రుపాయలు ఖర్చ పెడ్తుందన్నారు.విద్యార్థినీల మేలుకు కూటమి ప్రభుత్వం ఎన్నో గొప్ప సంస్కరణలు రూపొందించిందన్నారు. విద్యార్థినీలు తమ కుటుంబసభ్యులతో మాట్లాడేందుకు ఫోన్ సౌకర్యం కల్పించామన్నారు.నాణ్యత లేని వస్తువులు వస్తే వెనక్కు పంపాలని ఆమె ఆదేశించారు.ఆమె తనిఖీ సమయంలో ప్రిన్సిపాల్ లేకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం ప్రిన్సిపాల్ కార్యాలయంలో మంత్రితో జిల్లా తెదేపా నాయకులు యం.సుబ్బరాయుడు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్‌లు మాట్లాడారు.ఈ గురుకులం పాఠశాలకు సొంత భవనం కావాలని,కర్నూలు రోడ్డులో సొసైటీ ప్రక్కన ఉన్న బిసి బాలికల వసతిగృహంలో వందలాది మంది విద్యార్థినీలు చేరారని వారికి సరైన వసతులు లేవని అదనపు గదులు కావాలని కోరారు.మంత్రి సవిత స్పందిస్తూ మీ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు తన దృష్టికి ఈ సమస్యలను తీసుకువచ్చారన్నారు.తాను విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కు వివరించానన్నారు.త్వరలోనే మీ సమస్యలన్నీ తీరుతాయన్నారు.విద్యార్థినీలకు ఏమైనా ఇబ్బందులు కలిగిస్తే చూస్తు ఊరుకోమని పాఠశాల సిబ్బందిని మంత్రి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు,మాజీ ఎంపిపి,తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేదావతి నదిపై.. బ్రిడ్జి నిర్మాణానికి బాధ్యత తీసుకుంటాం

- కర్ణాటక రాష్ట్రం బళ్లారి ఎంపీ తుకారామ్ హామీ
- ఉగాది రోజున బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ చేస్తాం
- గూళ్యంలో పర్యటించిన కర్ణాటక ఎంపీ, ఎమ్మెల్యేలు

**హాలహర్వి, అక్టోబరు16, ప్రభాతవార్త;**

కర్ణాటక-ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దులో ఉన్న వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి బాధ్యత తీసుకుంటామని కర్ణాటక రాష్ట్రం బళ్లారి ఎంపీ తుకారామ్ అన్నారు. గురువారం మండలంలోని గూళ్యం గ్రామంలో ఆయన పర్యటించారు. వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణం వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి ఎంత నిధులు ఖర్చు అవుతాయన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గూళ్యం గ్రామంలో వెలిసిన శ్రీ గాదిలింగేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. శ్రీ గూళ్యం గాదిలింగేశ్వరస్వామి వారి ఆశీర్వాదం వల్ల తాను రెండుసార్లు ఎమ్మెల్యేగానూ, ఒకసారి ఎంపీగానూ ఎంపిక కావడం జరిగిందన్నారు. గూళ్యం గ్రామ సమీపంలో ఉన్న వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణం జరిగితే ఆంధ్ర-కర్ణాటక



సరిహద్దు గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. వేదావతి నదిపై బ్రిడ్జి లేకపోవడంతో ఆంధ్ర, కర్ణాటక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇరు రాష్ట్రాల ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేస్తామన్నారు. ఈ విషయాన్ని సీఎం సిద్ధరామయ్య దృష్టికి తీసుకెళ్తామన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేసి తమకు నివేదికను అందించాలని బళ్లారి పంచాయతీ రాజ్ కమిషనర్ లింగమూర్తిని ఆదేశించారు. 2026 ఉగాది రోజున వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే బళ్లారి నుంచి ఆంధ్ర సరిహద్దు వరకు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ సమావేశంలో సండూరు ఎమ్మెల్యే అన్నపూర్ణ, కంప్లీ ఎమ్మెల్యే గణేష్, బళ్లారి మాజీ మేయర్ శశికళ కృష్ణమోహన్, గూళ్యం మాజీ సర్పంచ్ రాజశేఖర్‌గౌడ్, కురువ సంఘం నాయకులు పూజారి మల్లన్న, బజారప్ప, వీరేశప్ప, లింగమల్లప్ప, మాజీ ఎంపీపీ గాదిలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

